క్లుప్తంగా

మర్రిచెట్టు నరికివేతను అడ్డుకున్న స్థానికులు



చెట్టును నరకడాన్ని అడ్డుకునేందుకు వచ్చిన పోలీసు అధికారులు

కనిగిరి రూరల్: చరిత్రకు సాక్ష్యంగా పురాతన కాలం నాటి మర్రిచెట్టును నరికి వేతను స్థానికులు అడ్డుకున్నారు. పట్టణంలోని దొరువు వద్ద పురాతన కాలం నుంచి ఊడల మర్రి చెట్టు ఉంది. అ చెట్టు ఊడలు, కొమ్మలు తన స్థలంలోకి వస్తున్నాయంటూ పక్కనే నివాసం ఉంటున్న వ్యక్తి సోమవారం చెట్టు కొమ్మలను, ఊడలను మర్రి చెట్టు భాగాన్ని నరికిస్తున్నాడు. దీంతో స్థానికులు సుమారు 100 ఏళ్ల నాటి చరిత్రకు సాక్ష్యంగా గల చెట్టును నరకడం సరైంది కాదంటూ రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ ఎస్‌కే ఖాజావలి, ఎస్సై థెరిస్సా ఫిరోజ్‌లు ఘటన స్థలానికి వెళ్లి మర్రిచెట్టును నరకడాన్ని అడ్డుకున్నారు. చెట్టు కొడుతున్న వ్యక్తులను ఆదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సురేష్



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఆదిమూలపు సురేష్

కొండపి (సింగరాయకొండ): కొండపి బీసీ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్నేలు కుమారుల వివాహం గత బుధవారం జరిగింది. సోమవారం కొర్నేలు గృహానికి వెళ్లి నూతన దంపతులు బాలిశెట్టి పాలు–రూతు, బాలిశెట్టి జీవన్ కుమార్–అమూల్యలకు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ కొండపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఇతర నాయకులు ఉన్నారు.

ప్రతిభా పురస్కారాలకు పేర్లు నమోదు చేసుకోవాలి



ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘు నాయకులు

పామూరు: ఉమ్మడి ప్రకాశం జిల్లా పేద నాయీబ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా ప్రతిభా అవార్డులు, ఉపకా వేతనానికి దరఖాస్తు చేసుకోవాలని నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘు అధ్యక్షుడు అరియారం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అక్టోబర్ 6వ తేదీ ఆదివారం ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో నిర్వహించే ప్రతిభా పురస్కారాలకు 10వ తరగతి నుంచి డిగ్రీ చదివే విద్యార్థులు తమ అప్లికేషన్‌లు ఒంగోలు నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న శ్రీరాఘవ బుక్ డిపోలో అందజేయాలన్నారు. వివరాలకు 95738 66863 నంబర్‌ను సంప్రదించాలన్నారు. పసుపులేటి రఘురాం, నాయీబ్రాహ్మణ సేవా సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

తేజ క్లినిక్‌పై వైద్యాధికారుల దాడులు

సింగరాయకొండ: ప్రభుత్వ అనుమతులు లేకుండా, సర్టిఫికెట్లు లేకుండా రోగులకు చికిత్స చేస్తున్న తేజ క్లినిక్‌పై సోమవారం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ, డీసీఎస్ డాక్టర్ వాణిశ్రీ ఆకస్మికంగా దాడిచేశారు. ఆస్పత్రి నిర్వహించటానికి ఎటువంటి అనుమతులు లేవని, మందుల షాపునకు, లేబొరేటరీ నిర్వహణకు అర్హత గల ఫార్మసిస్టు, లాబ్ టెక్నీషియన్ లేరని గుర్తించారు. చికిత్స చేసినా, మందులు అమ్మినా, రక్త పరీక్షలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం డీఎం అండ్ హెచ్ ఓను ఆయన కార్యాలయంలో కలవాలని నోటీసులు జారీ చేశారు. డీఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో సజీవుడు డాక్టర్ వైఎస్సార్

- జనం గుండెల్లో నిండిన నేత వైఎస్సార్
- కనిగిరి నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- సుమారు 500 మందికి చీరల పంపిణీ
- రెండు వేల మందికి అన్నదానం



కనిగిరి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ, నేతలు, ప్రజాప్రతినిధులు



కనిగిరి: చీరలు పంపిణీ చేస్తున్న పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



వెలిగండ్లలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న గుంటక తిరుపతిరెడ్డి

కనిగిరి రూరల్: ప్రజా సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో నిత్య సజీవుడిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ నిలిచారని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కనిగిరి నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక చెక్ పోస్టు వైఎస్సార్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదవాడి ముఖంలో చిరునవ్వులు వెలిగించిన మహానేత డాక్టర్ వైఎస్సార్ అని కీర్తించారు. వైఎస్సార్ సీపీ పాలనతో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా..అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలు దక్కాయన్నారు. అబద్ధపు హామీలతో, మోసపూరిత వైఖరితో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేస్తోందన్నారు. పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు సీహెచ్ సాల్మన్, వైఎం సరితారెడ్డి, ఓమోగా రామిరెడ్డి, జి.బొర్రారెడ్డిలు మాట్లాడారు.

దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో చెక్ పోస్టు వద్ద సుమారు 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం 2 వేల మందికి అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఒకే రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, కటికల వెంకట రత్నం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్.మాణిక్యరావు, లక్ష్మీనర్సారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఎస్‌కే రహీం, డాక్టర్ రసూల్, పార్టీ మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీను, గురుప్రసాద్, సీహెచ్ కిషోర్, ఆది నారాయణరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గోవిందరెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, చింతం శ్రీనివాసుల యాదవ్, శ్రీహరిరెడ్డి, సిద్ధారెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, ఖాశింసా, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, గ్యాస్ సందాని, జిలానీ, మహేశ్వరి, సుస్మిత నాగూర్‌బీ, భారతి, షకీలా, నాని, టి.సురేష్, నాగేశ్వరరావు, గోనా జేమ్స్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే మాచవరం వైఎస్సార్ విగ్రహానికి పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ గఫార్, స్థానిక కౌన్సిలర్ పోతిరెడ్డి రాజారెడ్డి, సూరసాని లక్ష్మీ నర్సారెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, కొండల రావు, బాల గురవయ్య, రమేష్‌రెడ్డి, న్యాయవాది సుమైర్ పాల్గొన్నారు. చాకిరాల ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ దంతులూరి ప్రకాశం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గంజి వెంకటేశ్వరరెడ్డి, శంకర్, దంతులూరి వెంకటయ్య, పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సోమవారం మండల కేంద్రం సీఎస్‌పురం, మండలంలోని అయ్యలూరివారిపల్లె, కోవిలంపాడుతో పాటు పలు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యలూరివారిపల్లెలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల భారతీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోవిలంపాడులో పార్టీ మైనారిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ బజాజ్‌బుజ్జి, పార్టీ సీనియర్ నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గంటా వెంకటరామిరెడ్డి, ముత్యాల రవి, గోను రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటరెడ్డి, విష్ణురెడ్డి, ఏలిక నాగేశ్వరరావు, ఎస్.రాజారత్నం, షేక్ సుభానీ, షేక్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

వెలిగండ్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన మహానేత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల, మొగళ్లూరు, తమ్మినేనిపల్లి, గుడిపాటిపల్లి తదితర గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెలిగండ్ల ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ టి.సురేష్‌బాబు, యెలికె రమణయ్య, వై.నాగూర్ యాదవ్, కటికల వెంకటరత్నం, చిలకల నారాయణరెడ్డి, కె. వెంకట్రామయ్య, తమ్మినేని శివరామయ్య, ఆవుల తిరుపతిరెడ్డి, టి.నాని, కాకర్ల వెంకటేశ్వర్లు, గోనా జేమ్స్, సైకం ఏడుకొండలు, రంగయ్య, సోమయ్య, దమ్ము చెన్నకేశవులు, యెలికె నారాయణ పాల్గొన్నారు.

పీసీపల్లి: పేదవాడి గుండెల్లో పదిలంగా ఉన్న నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి..అని మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని పీసీపల్లి, పెదయిర్లపాడు పిల్లివారిపల్లి, శంకరాపురం, నేరేడుపల్లి గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఓకేరెడ్డి, మండల కన్వీనర్ శీలం సుదర్శనం, పులి వెంకటేశ్వరరెడ్డి, పోలు జయరాంరెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, ఎంపీటీసీ సభ్యులు భూమిరెడ్డి కొండారెడ్డి, గుంటగాని భాస్కర్, మూలె నారాయణరెడ్డి, పరిమి వెంకట్రావు, ముర్రిగింది సర్పంచ్ నల్లగంగుల శ్రీను, షేక్ నజీర్ కరీంబాయ్, బలసాని మోహన్, పాలగిరి బ్రాల్రెడ్డి, వెంగల్రెడ్డి, పరుచూరి రమేష్, రెడ్డి, నడికొట్టు వెంకటరెడ్డి, చిలకల నారాయణ, గోపిరెడ్డి రోసిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు దద్దాల నివాళి

పీసీపల్లి మండలం గుంటుపల్లి పంచాయతీ మూలవారిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళులర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, మాజీ సర్పంచి గొబ్బిళ్ల శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు భూమిరెడ్డి కొండారెడ్డి, పర్చూరి రమేష్, నరాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: జనం మదినిండా మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారని, ఆయన స్ఫూర్తితోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ అన్నారు. మండల కేంద్రం పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయంతో పాటు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ సెంట్రింగ్‌చాంద్‌బాషా, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కో ఆప్షన్ నాయబ్ రసూల్, ఎంపీటీసీ పోలినేని శ్రీను, చెనికల శ్రీను, పిన్నిక రత్తయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జెక్కు శ్రీనివాసరెడ్డి, షేక్ గయాజ్, పి.బాలసిద్ధయ్య, సూరిపోగు మాల్యాద్రి, ఎంఏటీ నాయబ, శ్రీరాం శ్రీను, పాలేటి ప్రేమ్, టి.అంజి, అంచూరి సత్యం రెడ్డి, ప్రహ్లాద, రంగారెడ్డి, భీమిరెడ్డి, కాలేషా, రంగారెడ్డి, నర్సిరెడ్డి, ఇర్రి వినోద్, బోయళ్ల మహేష్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



సీఎస్‌పురం: అయ్యలూరివారిపల్లెలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

హనుమంతునిపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వర్ధంతి వేములపాడు, మహమ్మందాపురం, లింగంగుంట్ల, గాయంవారిపల్లి, హాజీపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాద్, మండల కేంద్రం సర్పంచ్ కత్తి రాజారావు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఓసీ, బీసీ, ఎస్సీ, మండల నాయకులు జి.ఆదినారాయణరెడ్డి, కె.నారాయణ, రుద్రపాటి రాజు, పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, కోండారెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మౌలాలీ, కలుకూరి చిన్న, కొటపాటి మోహన్‌రెడ్డి, కేతిబోయిన వెంకట కాశయ్య, మాజీ సర్పంచ్ బైనబోయిన కాటంరాజు, రుద్రపాటి రాజు, దేవిరెడ్డి వెంకట స్వామి, కస్తాల బాలాజీ, బంకా నిరసింహులు, ముసలయ్య, ఏలుక తిరుపతయ్య, చిట్యాల నాగార్జున్‌రెడ్డి, మేకల రాఘవాచారి, గుంటక రమణారెడ్డి, వెంకటేశ్వరెడ్డి, నారాయణ, ముసలయ్య, వెంకటేశ్వరెడ్డి, వనుకూరి రామిరెడ్డి, కొండయ్య, నారాయణ పాల్గొన్నారు.



పీసీపల్లి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దద్దాల



పీసీపల్లి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పామూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

సంక్షేమ ప్రదాత.. వైఎస్సార్

- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్
- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- వాడవాడలా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులు

కొండపి (సింగరాయకొండ): సంక్షేమ ప్రదాత, అభివృద్ధి విధాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా కొండపి నియోజకవర్గంలో వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. కొండపి తహసీల్దార్ కార్యాలయం, సచివాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, ఆరోగ్యశ్రీ, రెండు రూపాయలకే కేజీ బియ్యం లాంటి పథకాలను విజయవంతంగా వైఎస్సార్ అమలు చేశారన్నారు. ఆయన మరణించి 15 సంవత్సరాలైనా ప్రతిఒక్కరి గుండెల్లో ఇంకా బతికే ఉన్నారన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొండపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, ఆరికట్ల హరినారాయణ, మోపర్తి నారాయణ, మండవ కొండయ్య, వల్లంరెడ్డి రమణారెడ్డి, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బచ్చల కోటు, షేక్ వన్నూరు, పెట్లూరు శ్రీనివాసరెడ్డి, పర్చూరి శ్రీను, శేఖర్‌రెడ్డి, చిన్నబ్బి, వై.వసంత్, కొర్నేలు, తదితర నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

– కొండపి మండలం ముప్పవరం గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు మాదాల సుబ్బారావు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– కొండపి మండలం కె.ఉప్పలపాడులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరంజక పథకాలు అందించిన వైఎస్సార్...

సింగరాయకొండ: జనరంజక పథకాలను పార్టీలకు అతీతంగా అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కందుకూరు రోడ్డు సెంటర్, శానంపూడి రోడ్డులోని వైఎస్సార్ ఆర్చి వద్ద వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బింగినపల్లిలో సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి వైఎస్సార్‌కు నివాళులర్పించారు. శానంపూడి, పాకల, ఊళ్లపాలెం గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, నాయకులు షేక్ కరీం, సయ్యద్ అబిద్‌ఆలీ, మసనం వెంకట్రావు, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా, యనమల మాధవి, రాపూరి ప్రభావతి, మాదాల శంకర్, షేక్ నౌషాద్, షేక్ సుల్తాన్, షేక్ కరిముల్లా, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మిడసల అశోక్, షేక్ సుల్తాన్, హనుమంతరావు, పి.శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి మండలంలో...

మర్రిపూడి: వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, గుండ్లసముద్రం గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మర్రిపూడి బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు మాకినేని సుధారాణి వెంకట్రావు, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, దారుకుమల్లి గోవిందరెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, అలికేపల్లి కోటేశ్వరరావు, గుదే శివయ్య, ఇనుకొల్లు వెంకటేశ్వరరెడ్డి, పల్లకి బసిరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, పడిదపు వెంకటేశ్వర్లు, గుడిపల్లి వీరాచార్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

పొన్నలూరు మండలంలో...

పొన్నలూరు: మండలంలోని పొన్నలూరు, పైరెడ్డిపాలెం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మండల మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, మన్నెం చినవెంకటేశ్వర్లు, దాసరి రవి, అన్నెం కొండారెడ్డి, చిడిపోతు హరిబాబు, గొల్లపూడి రవణయ్య, గడ్డం మాల్యాద్రి, కంచర్ల రవణయ్య, కాటూరి రంగయ్య, గుత్తి భాస్కర్, గొడపేరు విజయ్, గడ్డం వేణుబాబు, మన్నెం రవణయ్య, అడ్వకేట్ దారా మాధవరావు, పేరుగు కోటేశ్వరరావు, కర్నా మస్తాన్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టంగుటూరు మండలంలో...

టంగుటూరు: వైఎస్సార్ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరు బొమ్మల సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకుడు పుట్టా వెంకట్రావు, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయవరం సర్పంచ్ మల్లవరపు పేరమ్మ, అనంతవరం సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు వైఎస్సార్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొణిజేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించి అన్నదానం చేశారు. సర్పంచి గుంజి వెంకయ్య, ఎంపీటీసీ బుర్రా అంకరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



సింగరాయకొండ : అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి మండలంలో...

జరుగుమల్లి (సింగరాయకొండ): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో దగ్గుమాటి బూసిరెడ్డి ఆధ్వర్యంలో, బస్టాండు సెంటర్‌లో దుంపా అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలలో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ సెంటర్‌లో అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బత్తిన మదన మనోహర్, నాయకులు పుట్టా అంజిరెడ్డి, మారెడ్డి జయరామిరెడ్డి, మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, పల్లా అనూరాధ, సర్పంచ్ కె.పున్నారావు, శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



కొండపి: కె.ఉప్పలపాడులో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు డాకా పిచ్చిరెడ్డి



మర్రిపూడిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు



కొండపిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

సీహెచ్‌సీలో డాక్టర్‌లు రాక రోగుల ఇక్కట్లు

- గంటల కొద్దీ డాక్టర్ల కోసం ఎదురుచూపులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పేషెంట్లు

పామూరు: మండల కేంద్రం పామూరు 30 పడకల కమ్యూనిటీ వైద్యశాల (సీహెచ్‌సీ)లో ఒక చిన్నపిల్లల వైద్యురాలు, గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, సీఏఎస్ జనరల్, అనస్థీషియా డాక్టర్లు ఉన్నారు. వైద్యసేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభంకావాల్సి ఉండగా 10.35 గంటలకు కేవలం సీఏఎస్ జనరల్ డాక్టర్ సుభానీబాషాతో పాటు, అనస్థీషియా డాక్టర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. చిన్నపిల్లల వైద్యురాలు, గైనకాలజిస్ట్ రాకపోగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ డాక్టర్లు సెలవులో ఉన్నారు. అప్పటికే సుమారు 50 మందికిపైగా పేషెంట్లు గంటల తరబడి డాక్టర్ల కోసం ఎదురుచూపులు చూస్తూ చేసేదిలేక ఊసూరుమంటూ కూర్చొని ఉన్నారు. ఒక పక్క సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతుంటే మరోపక్క డాక్టర్లు విధులకు సక్రమంగా రాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై డీసీహెచ్‌ఎస్ శేషుకుమార్‌ను వివరణ కోరగా వైద్యుల సమయపాలన పాటించేలా చూస్తామన్నారు.



ఓపీ విభాగంలో గుంపుగా ఉన్న పేషెంట్లు, కుటుంబ సభ్యులు